

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028



విజయ డెయిరీలో నామినేషన్ సందడి.






Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 251 | పేజీలు - 08 | వెల - 05/- | ఆదివారం 06-09-2026


## టీచర్లకు సీఎం కీలక సూచనలు

● నేటి సున్నిత పరిస్థితుల్లో బోధన టీచర్లకు పెను సవాల్ అని సీఎం చంద్రబాబు అన్నారు ● గతంలో దండించేవారని, ఇప్పుడు మందలించినా ఇబ్బందులేనని వ్యాఖ్యానించారు ● విద్యార్థుల్లో పెరుగుతున్న హింసా ప్రవృత్తి, మానసిక బలహీనతలపై ఆవేదన వ్యక్తం చేశారు ● ఉద్యోగులకు 12వ పీఆర్సీ కమిటీ, రెండు డీఏల విడుదలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది ● ఏఐ వంటి టెక్నాలజీ వచ్చినా గురువుల స్థానాన్ని ఏదీ భర్తీ చేయలేదని స్పష్టం చేశారు



గతంలో దండనతో అయినా విద్యార్థులకు పాఠాలు నేర్పించే వీలుండేదని, కానీ నేటి సున్నితమైన పరిస్థితుల్లో కనీసం వారిని మందలించినా ఉపాధ్యాయులకు ఇబ్బందులు తప్పడంలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో విద్యాబోధన అత్యంత సవాళ్లతో కూడుకున్న అంశంగా మారిపోయిందని ఆయన అన్నారు. ఇలాంటి సున్నితమైన వాతావరణంలో ఉపాధ్యాయులు ఎంతో వివేకంతో ఆలోచించి వ్యవహారాలను చక్కబెట్టాలని పిలుపునిచ్చారు. విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, మారుతున్న సామాజిక పరిస్థితులు, విద్యార్థుల ప్రవర్తనపై కీలక వ్యాఖ్యలు చేశారు.

సామాజిక మాధ్యమాల ప్రభావంతో విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలవుతున్నారని, మానసిక బలహీనతతో తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని చంద్రబాబు అన్నారు. ఇటీవలి కాలంలో తెలుగు రాష్ట్రాల్లో జరిగిన కొన్ని ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు ప్రిన్సిపల్‌ను హత్య చేయడం, విజయనగరంలో ఓ బాలుడు కన్నతల్లినే చంపడం, విశాఖలో టీచర్ కొట్టిన దెబ్బకు ఆరేళ్ల చిన్నారి షాక్‌తో ప్రాణాలు విడవడం వంటి ఘటనలు తనను కలచివేశాయని తెలిపారు. గతంలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ చూడలేదని, ఈ పరిస్థితులను అధిగమించేందుకు విద్యార్థులకు యోగా, ధ్యానం, ఆధ్యాత్మిక చింతన వంటివి అలవాటు చేయాలని సూచించారు.


మిగతా 2లో


## రూ.344.92 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

☛సిరిసిల్ల, సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా పాతుతాం

☛కేసీఆర్ సభకు రా..లేదా గౌరవంగా రాజీనామా చేయి

☛వెయ్యి రోజుల ప్రగతి పాలన సభలో సీఎం రేవంత్‌రెడ్డి



నల్లగొండ ప్రతినిధి :'ప్రతిపక్షనేత కే చంద్రశేఖరరావు (కేసీఆర్) శాసనసభకు రా... లేకుంటే గౌరవంగా పదవికి రాజీనామా చేయి...గజ్వేల్‌లో తేల్చుకుందాం' అని సీఎం ఏ రేవంత్‌రెడ్డి సవాలు విసిరారు. "మీరు రాయి విసిరితే.. మేము ఆ రాయితోనే సమాధానం చెబుతాం... మీ సంస్కారం ఏంటో నా సంస్కారం ఏంటో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కలిసి అసెంబ్లీకి రావాలి. అక్కడే చూసుకుందాం. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, విద్య, సంక్షేమం సహా అన్ని అంశాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు సిద్ధం" అని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ?వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో రూ.32 కోట్లతో నిర్మించిన వంద పడకల ఏరియా ఆస్పత్రిని శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అక్కడే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.


మిగతాది 2లో





2


## మేం సిద్ధం..

స్థానిక పోరు నుంచి చంద్రబాబులా పారిపోం!

☛స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామన్న గుడివాడ అమర్నాథ్

☛ఎన్నికల్లో పోటీ చేయడానికి కూటమి పార్టీలు వణుకుతున్నాయని ఎద్దేవా

☛ఎన్నికల నుంచి తప్పించుకునేందుకు దిగజారుడు యత్నాలు చేస్తున్నారని విమర్శ

## రాజకీయాలకు అయ్యన్నపాత్రుడు గుడ్‌బై

రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్టు అయ్యన్న ప్రకటన

వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నానని వెల్లడి

ఈ మూడేళ్ల కాలంలో తన నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి

## మిస్ వరల్డ్ 2026గా జోహెర్రీ మోలా

మిస్ వరల్డ్ 2026 కిరీటం డొమినికన్ రిపబ్లిక్ సుందరి జోహెర్రీ డొమింగ్వెజ్ కైవసం

● వియత్నాంలో జరిగిన 73వ ప్రపంచ సుందరి పోటీలు

● భారత్ అందాలభామ నికితా పోర్వాల్‌కు టాప్ 20లో చోటు దక్కని వైనం

● టాప్ 40లో స్థానం సంపాదించి సరిపెట్టుకున్న నికిత

● మలేసియా, స్పెయిన్ సుందరీలకు రన్నరప్ స్థానాలు



వియత్నాం వేదికగా అట్టహాసంగా జరిగిన 73వ మిస్ వరల్డ్ 2026 పోటీలు ముగిశాయి. ఈ ప్రతిష్ఠాత్మక కిరీటాన్ని డొమినికన్ రిపబ్లిక్‌కు చెందిన జోహెర్రీ మోలా డొమింగ్వెజ్ గెలుచుకుంది. స్పెయిన్‌కు చెందిన ఎలిసబెత్ రెయిన్స్ మొదటి రన్నరప్‌గా,


మిగతాది 2లో


## సమస్యలు గాలికొదిలేసి

### దేనికి ఈ సంబరాలు?: రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

● వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ● సమస్యలను గాలికొదిలేసి వేడుకలు జరుపుకుంటున్నారంటూ హరీశ్ విమర్శ ● ప్రభుత్వం కుంభకోణాలమయం అయిందని ఆరోపణ




2


కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన వేడుకలను జరుపుకోవడంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.

## 175 మంది ఉత్తమ గురువులకు సత్కారం

ఉపాధ్యాయులను సత్కరించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

☛నేడు ఉపాధ్యాయ దినోత్సవం ☛విజయవాడలో కార్యక్రమం

☛హాజరైన సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

☛175 మంది ఉత్తమ గురువులకు పురస్కారాలు అందజేత




మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గురుపూజోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించింది. విజయవాడలోని ఏ-కన్వెన్షన్ సెంటర్‌లో మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుక పండుగ వాతావరణంలో సాగింది. కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథులుగా హాజరై, రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 175 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు, ఉపాధ్యాయులు, అధ్యాపకుల అభిప్రాయాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాల్ బోర్డులను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆసక్తిగా తిలకించి, పలు సూచనలు చేశారు.


మిగతాది 2లో


## ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు కొత్త నిబంధనలు

మున్సిపల్ ఎన్నికల్లో బ్యాలెట్ బదులు తొలిసారిగా ఈవీఎంలు, నోటా వినియోగం




2


డిప్యూటీ మేయర్ ఎన్నికకు కఠిన నిబంధనలు.. విప్ ధిక్కరిస్తే సభ్యత్వం రద్దు

నామినేషన్ డిపాజిట్లు ఖరారు.. అభ్యర్థులకు అఫిడవిట్ తప్పనిసరి

కడప కార్పొరేషన్‌లో 66కు పెరగనున్న డివిజన్లు

ఎన్నికల నిర్వహణపై మూడు కీలక జీవోలు జారీ చేసిన ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న బ్యాలెట్ పత్రాల విధానానికి స్వస్తి పలికి, ఇకపై ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎంలు) వాడాలని నిర్ణయించింది. ఓటర్లకు తొలిసారిగా 'నోటా' (నన్ ఆఫ్ ది ఎబౌవ్) ఆప్షన్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం నూతన నిబంధనలతో కూడిన మూడు కీలక జీవోలను జారీ చేసింది. డిప్యూటీ మేయర్ ఎన్నికకు సంబంధించి ప్రభుత్వం కఠిన నిబంధనలను ప్రవేశపెట్టింది. మున్సిపల్ కార్పొరేషన్ తొలి సమావేశం జరిగిన 15 రోజుల్లోగా డిప్యూటీ మేయర్ ఎన్నిక పూర్తి చేయాలని స్పష్టం చేసింది.

## సౌదీ రక్షణకు 5 బిలియన్ డాలర్ల ఆయుధాలు

● ఇరాన్, హూతీ రెబెల్స్ నుంచి సౌదీకి నిరంతరం ఎదురవుతున్న దాడులు

● సౌదీ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేసే దిశగా అమెరికా నిర్ణయం

● ఆయుధాల విక్రయంపై కాంగ్రెస్ కు ఇప్పటికే సమాచారమిచ్చిన ట్రంప్ ప్రభుత్వం




2





2


## కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది: రాంచందర్ రావు

● 22ఏ నిషేధిత భూముల జాబితాపై రాంచందర్ రావు విమర్శలు ● ధరణి పేరుతో ప్రజలను పీడించిన కేసీఆర్ ప్రభుత్వం ఓటమిపాలైందని ఆరోపణ ● రేవంత్ కూడా అదే బాటలో పయనిస్తూ తన గోతిని తానే తవ్వుకుంటున్నారని వ్యాఖ్య

# ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు కొత్త నిబంధనలు

డిప్యూటీ మేయర్ ఎన్నిక పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఎన్నికకు ఒకరోజు ముందే పార్టీలు తమ కౌన్సిలర్లకు విప్ జారీ చేయాలి. విప్‌ను ధిక్కరించిన వారి సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేస్తారు. ఒకవేళ ఓట్లు సమానంగా వస్తే, లాటరీ ద్వారా విజేతను ప్రకటిస్తారు. ఏదైనా కారణంతో డిప్యూటీ మేయర్ పదవి ఖాళీ అయితే, ఆరు నెలల్లోగా ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. తాజా నిబంధనల ప్రకారం, నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు డిపాజిట్ మొత్తాలను కూడా ఖరారు చేశారు. మేయర్, కార్పొరేటర్ స్థానాలకు పోటీ చేసే జనరల్ కేటగిరీ అభ్యర్థులు రూ.5,000, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.2,500 డిపాజిట్‌గా చెల్లించాలి. అభ్యర్థులు తమ ఆస్తులు, అప్పులు, విద్యార్హతలు, నేరచరిత్రకు సంబంధించిన వివరాలతో నోటరీ చేసిన అఫిడవిట్‌ను
తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. ఒక అభ్యర్థి గరిష్ఠంగా నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేయవచ్చు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్
(సవరణ) చట్టం–2026 (యాక్ట్ నం. 22) ఆగస్టు 28 నుంచే అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వం జీవో నం. 210లో పేర్కొంది. పోలింగ్ కేంద్రాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకునేలా ప్రిసైడింగ్ అధికారికి అధికారాలు కల్పించారు. ఇదే సమయంలో, కడప నగరపాలక సంస్థలో డివిజన్ల పునర్విభజన ప్రక్రియను కూడా ప్రభుత్వం ప్రారంభించింది. ప్రస్తుతం ఉన్న 50 డివిజన్లను 66కు పెంచుతూ డ్రాఫ్ట్
ప్రతిపాదనలు విడుదల చేసింది. సెప్టెంబర్ 11 వరకు దీనిపై అభ్యంతరాలు, సూచనలు స్వీకరించి, సెప్టెంబర్ 14న తుది నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఈ కొత్త నిబంధనలు, మార్గదర్శకాల ఆధారంగానే రాష్ట్రంలో రానున్న పురపాలక ఎన్నికల ప్రక్రియ జరగనుంది.

# 175 మంది ఉత్తమ గురువులకు సత్కారం






మంది ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు, ఉపాధ్యాయులు, అధ్యాపకుల అభిప్రాయాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాల్ బోర్డులను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆసక్తిగా తిలకించి, పలు సూచనలు చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ విద్యా విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన 175 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కరించారు. పాఠశాల విద్య నుంచి 79 మంది, ఇంటర్మీడియట్ నుంచి 24, సాంకేతిక విద్య నుంచి 14, విశ్వవిద్యాలయాల నుంచి 35 మంది, కళాశాల విద్య నుంచి 17 మంది, ఇంజనీరింగ్, ఫార్మసీ విభాగాల నుంచి ఆరుగురికి ఈ పురస్కారాలు దక్కాయి. అవార్డు గ్రహీతలను శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రం, మెడల్, జ్ఞాపికతో పాటు రూ.20 వేల నగదు బహుమతిని సీఎం, మంత్రి అందజేశారు. వేడుకలో భాగంగా ఇద్దరు ఉపాధ్యాయులకు అరుదైన గౌరవం లభించింది. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన టీచర్ రమ్యసుధ, కడప జిల్లాకు చెందిన స్కిల్ హబ్ కోఆర్డినేటర్ కె. వెంకట్రావులను ముఖ్యమంత్రి చంద్రబాబు తన పక్కనే వేదికపై కూర్చోబెట్టి సమున్నతంగా గౌరవించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## మేం సిద్ధం.. స్థానిక పోరు నుంచి చంద్రబాబులా పారిపోం: గుడివాడ అమర్నాథ్

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైసీపీ కచ్చితంగా పోటీ చేసి తీరుతుందని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. తమ అధినేత జగన్ ఎప్పుడూ ఎన్నికల బరి నుంచి తప్పించుకునే నాయకుడు కాదని అన్నారు. వైసీపీ హయాంలో స్థానిక ఎన్నికలు నిర్వహించినప్పుడు చంద్రబాబు భయపడి పారిపోయారని ఎద్దేవా చేసిన ఆయన, ప్రజాస్వామ్యంలో గెలుపోటములను ప్రజల తీర్పు ద్వారానే తేల్చుకోవాల్సి ఉంటుందన్నారు. స్థానిక పోరును ఎదుర్కొనేందుకు తమ పార్టీ అన్ని విధాలా సమరసన్నాహాలతో సిద్ధంగా ఉందని వెల్లడించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కూటమిగా ఒక్కటైనప్పటికీ, స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు వణుకుతున్నాయని అమర్‌నాథ్ ఎద్దేవా చేశారు. అధికార బలాన్ని
ఉపయోగించి స్థానిక సమరాన్ని వాయిదా వేసేందుకు, ఎన్నికల నుంచి తప్పించుకునేందుకు కూటమి నేతలు దిగజారుడు
యత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల విఫలంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి మొదలైందని, ఈ స్థానిక ఎన్నికల ఫలితాలతో తమ అసలు రంగు బయటపడుతుందనే భయంతోనే కూటమి నాయకులు జంకుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

# రాజకీయాలకు అయ్యన్నపాత్రుడు గుడ్‌బై



ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రకటన చేశారు. తాను ఇకపై రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. నర్సీపట్నంలో జరిగిన తన జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన అయ్యన్న, అసెంబ్లీ స్పీకర్‌గా తనకు మిగిలి ఉన్న మూడేళ్ల పదవీకాలంలో నియోజకవర్గంలో పనులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడానికి ప్రాధాన్యమిస్తానని ప్రకటించారు. గత 31 ఏళ్లుగా తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామన్నారు. మరోవైపు, రేపు (సెప్టెంబరు 6) నర్సీపట్నంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో 'బీసీ ఐక్య వేదిక సదస్సు' నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇస్తుంటే, వైసీపీ మాత్రం బీసీల హక్కులపై రాజకీయం చేస్తూ కుట్రలు పన్నుతోందని టీడీపీ నేతలు మండిపడ్డారు. వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు బీసీ వర్గాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# రూ.344.92 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

మహిళలు, విద్య, సంక్షేమం సహా అన్ని అంశాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు సిద్ధం" అని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ?వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో రూ.32 కోట్లతో నిర్మించిన వంద పడకల ఏరియా ఆస్పత్రిని శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అక్కడే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలపై ఘాటైన విమర్శలతో రాజకీయాలను వేడి పుట్టించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రాన్ని తొమ్మిదిన్నరేండ్లు పాలించిన బీఆర్ఎస్ అన్ని రకాలుగా రాష్ట్రాన్ని ముంచి గద్దెదిగిపోయిందని విమర్శించారు. '?బీఆర్ఎస్ కోటలపై కాంగ్రెస్ దండయాత్ర చేస్తుంది. ?సిరిసిల్ల, సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా పాతుతాం' అని సీఎం రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెలాఖరులో సిరిసిల్లకు వెళ్లి మూడు రంగుల జెండా ఎగురవేస్తానని, ఆ తర్వాత సిద్దిపేటపై దండయాత్ర చేస్తానని ప్రకటించారు. ?
బీఆర్ఎస్ నుంచి వచ్చే విమర్శలకు ఇకపై వెనక్కి తగ్గేది లేదని ష్టంచేశారు. బీఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని బందిపోట్లులా దోచుకున్నారని అన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు మోసపోయారని గుర్తుచేశారు. చివరి విడత రైతు భరోసా నిధులు వేయకుండానే గద్దె దిగిపోయారని చెప్పారు. సంపాదన పోయిందని బావ, బామ్మర్ది ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు. 'నాకు చదువు లేదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు, నాకు చదువు లేకపోయినా సంస్కారం ఉంది, అందుకే మీరు రోడ్లపై తిరుగుతున్నారు. నాకు సంస్కారం ఉంది కాబట్టే కొండా సురేఖ, సీతక్కతో రాఖీ కట్టించుకున్నాను' అని తెలిపారు. ఎక్కడ ఆస్తి రాసి ఇవ్వాల్సి వస్తుందోనని చెల్లెని బయటకు గెంటేశారని వ్యాఖ్యానించారు. నాలుగు ఇంగ్లీషు ముక్కలు వస్తే సరిపోదని, ఆడబిడ్డను చూసుకోవాలన్నారు. బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదని, ఆ పార్టీది అంతా చీకటిమయం అని అన్నారు. రేవంత్ ఉన్నంతకాలం బీఆర్ఎస్ అనే మొక్కనే ఎదగనివ్వనని అన్నారు. తెలంగాణ తులసివనంలో గంజాయి మొక్కను పీకుతామన్నారు. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ 90 స్థానాలు గెలిచి తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, నియోజకవర్గాల పునర్విభజన జరిగితే 117 స్థానాల్లోనూ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

??రైతు.. మహిళ.. యువతపై ఫోకస్

రైతు రుణమాఫీ, రైతుభరోసా, ధాన్యం కొనుగోళ్లు, సన్నవడ్ల బోనస్, ఉచిత విద్యుత్ ద్వారా రైతులకు రూ.1.70 లక్షల కోట్ల మేర ప్రయోజనం కల్పించామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలో 25.35 లక్షల మంది రైతులకు రూ.18,617 కోట్ల రుణమాఫీ చేశామని, రైతుభరోసా కింద రూ.36 వేల కోట్లు, ధాన్యం కొనుగోళ్లకు రూ.90 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు.మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను ప్రస్తావించిన సీఎం.. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని తెలిపారు. ?కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రశ్నపత్రాల లీకేజీలు, నియామకాల జాప్యంతో నిరుద్యోగ యువత నష్టపోయిందని విమర్శించారు.

??'పేదలకే పదవులు'

తమ ప్రభుత్వం సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. బలహీన వర్గాలకు చెందిన మహేష్‌కుమార్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా, పలువురిని ఎమ్మెల్సీలుగా నియమించామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కుటుంబ సభ్యులు, బంధువులకే పదవులు దక్కాయని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు.

?రూ.344.92 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

?ప్రగతి పాలన సభకు ముందు నకిరేకల్ పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేశారు. మొత్తంగా రూ.344.92 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో ప్రధానంగా రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఏరియా ఆసుపత్రిని ప్రారంభించారు. రూ.200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, రూ.20 కోట్ల సమీకృత మండల కార్యాలయాల సముదాయం, రూ.9.85 కోట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్, రహదారులు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, మున్సిపల్ కార్యాలయ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.

## మిస్ వరల్డ్ 2026గా జోహెర్రీ మోలా

(మొదటి పేజీ తరువాయి)

మలేసియాకు చెందిన తానూసియా చెట్టి రెండో రన్నరప్‌గా నిలిచారు. గత ఏడాది విజేత, థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాతా చువాంగ్‌శ్రీ.. కొత్త ప్రపంచ సుందరికి కిరీటాన్ని అలంకరించింది. కొత్త ప్రపంచ సుందరి జోహెర్రీ వృత్తిరీత్యా ఉపాధ్యాయురాలు, సామాజిక కార్యకర్త. 'వాయిసెస్ ఆఫ్ టుమారో' అనే సంస్థ ద్వారా వెనుకబడిన వర్గాల పిల్లలకు ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నారు. ఆమె కమ్యూనిటీ సేవ, విద్యారంగంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ కిరీటం దక్కిందని పలువురు ప్రశంసిస్తున్నారు. వచ్చే ఏడాది ఈ పోటీలకు టాంజానియా ఆతిథ్యం ఇవ్వనుంది. ఇదిలా ఉండగా, ఈ ఏడాది చివర్లో ప్యూర్టోరికోలో జరిగే మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరఫున కాజియా లిజ్ మేజో పాల్గొననున్నారు. ఈ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించిన ఫెమినా మిస్ ఇండియా వరల్డ్ 2024 నికితా పోర్వాల్ టాప్ 40 వరకు చేరుకుంది. అయితే, ఆ తర్వాతి రౌండ్‌లో టాప్ 20లో ఆమెకు చోటు దక్కకపోవడంతో భారత అభిమానులకు నిరాశ ఎదురైంది. అయినప్పటికీ, వరుసగా ఐదోసారి మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ స్థానం దక్కించుకునే పరంపరను నికితా కొనసాగించిందని, దేశానికి గర్వకారణంగా నిలిచారని మిస్ ఇండియా ఆర్గనైజేషన్ ఓ ప్రకటనలో అభినందించింది. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి చెందిన నికితా పోర్వాల్.. గతంలో టీవీ యాంకర్‌గా పనిచేశారు. నటిగా కూడా రాణిస్తున్న ఆమె, 'చంబల్ పార్' అనే బ్రిజ్ భాషా చిత్రంలో నటించారు. ఫైనల్‌లో ఆమె ధరించిన ప్రత్యేకమైన గౌను అందరినీ ఆకట్టుకుంది.

## సౌదీ రక్షణకు 5 బిలియన్ డాలర్ల ఆయుధాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్‌తో ఉద్రిక్తతలు, ప్రాంతీయ పోరాటాలు పరాకాష్టకు చేరిన తరుణంలో, గల్ఫ్ మిత్రదేశమైన సౌదీ అరేబియాకు 5 బిలియన్ డాలర్ల విలువైన అత్యాధునిక బాంబులు, గైడెన్స్ కిట్లు, రక్షణ పరికరాలను విక్రయించేందుకు అమెరికా విదేశాంగ శాఖ ఆమోదం తెలిపింది. పశ్చిమాసియా ప్రాంతంలో ఇరాన్ దళాలు, యెమెన్‌లోని హూతీ రెబెల్స్ నుంచి నిరంతరం ఎదురవుతున్న క్షిపణి, డ్రోన్ దాడులను తిప్పికొట్టేలా సౌదీ అరేబియా వైమానిక రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. అమెరికా భద్రతా ప్రయోజనాలకు అనుగుణంగా, నాటోయేతర కీలక భాగస్వామియైన సౌదీ రక్షణను బలోపేతం చేయడంలో భాగంగానే ఈ ఒప్పందం కుదిరినట్లు యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. ఈ ప్రతిపాదిత ఆయుధాల విక్రయంపై అగ్రరాజ్యం ఇప్పటికే తన కాంగ్రెస్‌కు అధికారిక సమాచారం అందించింది. పశ్చిమాసియాలో దాడులు తీవ్రరూపం దాల్చుతున్న సమయంలో అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం అంతర్జాతీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.

## టీచర్లకు సీఎం కీలక సూచనలు

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినా ఉపాధ్యాయుల స్థానాన్ని ఏదీ భర్తీ చేయలేదని చంద్రబాబు స్పష్టం చేశారు. టీచర్ వద్ద లేని సమాధానం ఏఐ కూడా చెప్పలేదని అన్నారు. విద్యార్థులను భవిష్యత్ ప్రపంచానికి సిద్ధం చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని, వారిని కేవలం పాఠాలకే పరిమితం చేయకుండా విలువలు, సంస్కృతి, దేశభక్తి, ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించాలని కోరారు. ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని, దేశానికే "ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్" ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. 2027 నాటికి రాష్ట్రంలో 100 శాతం అక్షరాస్యత సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే చేసిందని, వైసీపీ నేతలు 350కి పైగా పిటిషన్లు వేసి అడ్డుకోవాలని చూసినా వాటన్నింటినీ అధిగమించి నియామకాలు చేపట్టామని గుర్తుచేశారు. ఉపాధ్యాయులకు గౌరవం ఇస్తూ, వారి ప్రతిభకే పెద్దపీట వేసేలా పారదర్శక కౌన్సెలింగ్ విధానాన్ని చట్టబద్ధం చేశామని వివరించారు. గత ప్రభుత్వంలా కాకుండా, తాము ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సముచిత గౌరవం ఇస్తామని, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని భరోసా ఇచ్చారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలో అగ్రగామిగా నిలిస్తే, అందులో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్‌గా ఉండాలని, ఆ లక్ష్యానికి పునాదులు వేయాల్సింది ఉపాధ్యాయులేనని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## సమస్యలు గాలికొదిలేసి దేనికి ఈ సంబరాలు?:
## రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)


ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకుని సంబరాలు చేసుకుంటోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల తీరు 'ఉల్టా చోర్



కొత్వాల్ కో డాంటే' అన్న చందంగా తయారైందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాగిస్తున్న పరిపాలనా విధానాన్ని, ఆయన పనితీరును ప్రజలు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారని
మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కుంభకోణాలమయంగా
మారిపోయిందని హరీశ్ రావు ఆరోపించారు. హామీలు నెరవేర్చడంలో విఫలమైన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని తాము డిమాండ్ చేస్తుంటే, బాధ్యతారాహిత్యంగా కేసీఆర్ రాజీనామా చేయాలనడం విడ్డూరంగా ఉందన్నారు. రాజీనామా చేయాల్సింది కేసీఆర్ కాదని, ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డేనని తేల్చిచెప్పారు. విద్యార్థులు, నిరుద్యోగుల ఆవేదన, జీఓ 97 రద్దు, రైతాంగానికి నమ్మకమైన ఉచిత విద్యుత్ సరఫరా వంటి కీలక ప్రజా సమస్యలే ఎజెండాగా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ గళమెత్తుతుందని తెలిపారు. సభలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టేందుకు అధినేత కేసీఆర్ బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో పూర్తి దిశానిర్దేశం చేస్తారని హరీశ్ రావు స్పష్టం చేశారు.ద

## కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుంది: రాంచందర్ రావు

(మొదటి పేజీ తరువాయి)



సామాన్యుల ఆస్తులు, రైతుల పొలాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం భూదందా సాగిస్తోందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శించారు. 22ఏ నిషిద్ధ జాబితా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల సొంత భూములను లాక్కునేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నాయకత్వంలో ఈరోజు జరిగిన మహాధర్నాకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల భూములపై పడ్డ ఏ పాలకుడు చరిత్రలో బాగుపడలేదని హెచ్చరించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం 'ధరణి'తో ప్రజలను పీడించి ఏ విధంగా అధికారానికి దూరమైందో... ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో పయనిస్తూ తన గోతిని తానే తవ్వుకుంటున్నారని మండిపడ్డారు. హైడ్రా, క్యూర్, 22ఏ వంటి నిర్ణయాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, 30 శాతం కమీషన్ల కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో బీఆర్ఎస్ కంటే దారుణమైన పరాభవం తప్పదని స్పష్టం చేశారు. వెంటనే 22ఏ కింద చేర్చిన బాధితుల భూములపై రివ్యూ జరిపి, ఆ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందని తేల్చిచెప్పారు.

# పల్లెవెలుగు కథనంతో స్పందించిన అధికారులు





పల్లె వెలుగు

ఒకరిపై ఒకరు..

బాధ్యత ఎవరిది?

నంద్యాల పల్లెవెలుగు సెప్టెంబర్ 5 ప్రభావం: నంద్యాల: నంద్యాల పట్టణంలోని అంజుమన్ వీధిలో విద్యుత్ సర్వీస్ వైర్లకు సమీపంలో ప్రమాదకరంగా వేలాడుతున్న చెట్టు కొమ్మపై పల్లెవెలుగు ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. కొమ్మ ఎప్పుడు విరిగి విద్యుత్ వైర్లపై పడుతుందో, ప్రజలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందంటూ పల్లెవెలుగు కథనంలో ప్రజల ఆందోళనను వెలుగులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న చెట్టు కొమ్మను తొలగించారు. దీంతో అంజుమన్ వీధి ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అధికారులు స్పందించేలా చేసిన పల్లెవెలుగు కథనంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. **ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే పత్రిక ధ్యేయం.. సమస్య పరిష్కారం కావడమే పల్లెవెలుగు లక్ష్యం.**

## ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కూటం ప్రభుత్వం-ఏఐటీయుసి


**ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం 7న చలో కలెక్టరేట్.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్. రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు . ఆంధ్రప్రదేశ్ ఆటో అండ్ మోటార్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరగబోయే ఆటో డ్రైవర్ల ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలోని వివిధ ఆటో స్టాండ్ లలో ప్రచారం నిర్వహించిన ఏఐటీయూసీ ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూమన శ్రీనివాసులు, ఏఐటీయూసీ నంద్యాల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి శ్రీనివాసులు, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పఠనం జ్ఞానానికి దారి దీపం

పల్లె వెలుగు:పుస్తకం మనకు కొత్తలోకాన్ని పరిచయం చేస్తుంది. అక్షరంతోడైతే అజ్ఞానం




చీకట్లు తొలగిపోతాయనే వాక్యను స్ఫూర్తిగా తీసుకొనిరాసిన క వి త . కే వ లం సమాచారాన్నిసేకరించడం విద్య కాదు మన జీవితానికి మరియు సృష్టిలోని అన్నిజీవులకు మధ్య ఒక సామరస్యాన్ని బంధాన్ని ఏర్పరిచేదే నిజమైన చదువు పుస్తకాలు ఆ బంధాన్ని వెలిగించే కాంతి దీపాలు"రవీంద్రనాథ్ ఠాగూర్ కదిలిరా ఓయువత పఠనం వైపు పుస్తకమే చూపును ప్రగతి వైపు అక్షరాలంవెనుక ఉన్నది అనంత జ్ఞనం చదివితే మారును నీఆలోచనా విధానం అక్షరాల వెలుగుల్లో అంతం కాని ప్రయాణం పుస్తకాల సావాసం మనిషికి సంస్కారం పఠనమనే మంత్రంతో తెరుచును వివేకం ప్రతి పేజీ ఇచ్చును సరికొత్త లోకం స్మార్ట్ ఫోన్ల మాయలో పడి పుస్తకంతో స్నేహాన్ని మరవద్దు పుస్తకాల తోటలో పూలను కోల్పోకు సృజనను అడ్డుకోకు పఠనం ఒత్తిడిని దూరం చేసే సంజీవని అనితెలుసుకోపఠనం జ్ఞాపకాల పదునుపెంచే అమృత నిధి జ్ఞాపక శక్తిని పెంచే జ్ఞాన నిధిఆలోచనలకు ఆలంభణచిన్నగా మొదలుపెట్టు పఠనప్రయాణం ప్రతిభకు సానబెట్టు ఫోన్ పక్కన బెట్టి పుస్తకంతో గడిపితే విజయం నీకు దాసోహమౌతుంది కేవలం సమాచారం కాదు పుస్తకం అంటే విజ్ఞాన సర్వస్వంసృష్టితో మన అనుబంధాన్ని పెంచే విజ్ఞాన కాంతిఆలోచనా చైతన్యాన్ని పెంచే సాధనం పుస్తకం పఠనంతో సహనం సంఘీభావం జీవన సామరస్యం మనోవికాసం

మానవీయత వర్ధిల్లుతుంది.చరిత్ర పుటలను ఒకసారి తిరిగేయ్ మహానుభావుల చరిత్రలు చదివితే గమ్యాలను చేరుతావు పఠనం ఓటమిని గెలిపిస్తుంది వ్యక్తిత్వ వికాసానికి సజీవచైతన్యం.యువత పుస్తకం చేతబట్టు అజ్ఞానం గోడలను అక్షరంతో బద్దలు కొట్టు నేటి నీపఠనమే రేపటి నీప్రగతికి మార్గంఅని గుర్తుంచుకోపఠనం జ్ఞానానికి దారిదీపం(సెప్టెంబర్ 6జాతీయ పుస్తక పఠన దినోత్సవం సందర్భంగా) నేదునూరి కనకయ్య అధ్యక్షులుతెలంగాణ ఎకనామిక్ ఫోరం తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం తెలంగాణ వికాస వేదిక రచయిత కాలమిస్ట్

# విజయ డెయిరీలో నామినేషన్ సందడి.

**● మూడు ఖాళీ డైరెక్టర్ స్థానాలకు ప్రక్రియ ప్రారంభం ● అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు. ● డెయిరీ పరిసరాల్లో పోలీసుల నిఘా..అభ్యర్థులు,మద్దతుదారులపై దృష్టి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని నంద్యాల విజయ డెయిరీలో ఖాళీగా ఉన్న మూడు డైరెక్టర్ స్థానాల భర్తీకి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది.ఎన్నికల ప్రక్రియ నేపథ్యంలో డెయిరీ పరిసరాల్లో సందడి నెలకొంది.వివిధ వర్గాలకు చెందిన ఆశావహులు నామినేషన్లు దాఖలు చేసేందుకు తరలివస్తున్నారు. గతంలో డైరెక్టర్ ఎన్నికల నామినేషన్ సందర్భంగా డెయిరీ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈసారి పోలీసులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా డెయిరీ పరిసరాల్లో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.ప్రధాన ద్వారాల వద్ద ప్రత్యేకంగా సిబ్బందిని మోహరించి,అభ్యర్థులు, వారి




మద్దతుదారుల రాకపోకలను పర్యవేక్షిస్తున్నారు. డైరెక్టర్ స్థానాల కోసం ఎవరెవరు బరిలో నిలుస్తారన్న అంశం ఆసక్తికరంగా మారింది.నామినేషన్ల స్వీకరణ,పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ పూర్తయ్యే వరకు పరిస్థితిని నిశితంగా గమనించాలని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. డెయిరీ పాలకవర్గంలో చోటు దక్కించుకునేందుకు ఆశావహులు తమ వంతు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

నామినేషన్ కేంద్రం వద్దకు పెద్ద సంఖ్యలో మద్దతుదారులు చేరకుండా పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు.ఎలాంటి వాగ్వాదాలు,తోపులాటలు చోటుచేసుకోకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేశారు.డెయిరీ పరిసరాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు.

మూడు డైరెక్టర్ స్థానాల భర్తీతో విజయ డెయిరీలో పాలకవర్గ సమీకరణలు ఎలా మారుతాయన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# వినాయక చవితి మండపాలకు అనుమతి తప్పనిసరి.



**● నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలి. ● పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి.. ● డీజేలకు అనుమతి లేదు. ● ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి**

**మహానంది, పల్లె వెలుగు**

వినాయక చవితికి నిబంధనలు పాటిస్తూ పోలీసుల



అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని మహానంది ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది పోలీస్ స్టేషన్లో గణేష్ ఉత్సవ కమిటీ, మండపాల నిర్వాహకులతో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ..మండలంలో ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా వినయక చవితి వేడుకలు జరుపుకోవాలని సూచించారు. నిర్వాహకులకు ఆన్లైన్లో అనుమతులు మంజూరు చేసేందుకు సింగిల్ విండో ఈ-పోర్టల్ ‰‰‰. స్థ్రుఅవంస్థ్రబ్ఝఙ.అవ్ ను ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని తెలిపారు. ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్ఠించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు.వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు.మండప యజమానులు రహదారులపై, ప్రజలు తిరిగే రోడ్లపై ప్రతిష్ఠించరాదన్నారు. గణేష్ మండపాలను జాగ్రత్తగా చూసుకొనుటకు రాత్రి సమయంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు వాలంటీర్లు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. నాణ్యతతో కూడిన మండప నిర్మాణం చేపట్టాలన్నారు.గణేష్ మంటపం వద్ద ఇసుక బస్తాలను, నీటి డ్రమ్ములు వంటి అగ్ని నిరోధకాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకెళ్లే సమయంలో ఏ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని పోలీస్ శాఖ వారి సూచనలు పాటించాలన్నారు. మండపాలు, ఊరేగింపులకు డీజే లకు అనుమతి లేదన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ సమావేశంలో మహానంది పోలీస్ సిబ్బంది శేషు, రాజీవ్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.


# నంద్యాల మున్సిపాలిటీ 42 నుంచి 52 వార్డులుగా పునర్విభజన.

**● వార్డుల సరిహద్దులపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలకు ఆహ్వానం. ● సెప్టెంబర్ 5 నుంచి 11 వరకు అభిప్రాయాల సమర్పణకు అవకాశం.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పురపాలక సంఘంలో ప్రస్తుతం ఉన్న 42 వార్డులను 52 వార్డులుగా పునర్విభజించే ప్రక్రియకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలు, ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాలపై కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నతో శనివారం చర్చించారు. కమీషనర్ ఉ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు సర్క్యులర్ ఆర్.ఓ. నెం.13032/2/2026/హెచ్ హెచ్

1-2, తేదీ 01-09-2026 ద్వారా, అలాగే గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు డబ్ల్యు పి నంబర్.15045/2026లో తేదీ 03-09-2026న జారీ చేసిన ఉత్తర్వుల మేరకు నంద్యాల పురపాలక సంఘంలోని ప్రస్తుత 42 వార్డులను 52 వార్డులుగా పునర్విభజించేందుకు కొత్త షెడ్యూల్ జారీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ కు నివేదించారు.

ఈ మేరకు ఫారం నెం.1 / రూల్ 4(ఐ) నోటిఫికేషన్ ద్వారా ప్రతిపాదిత వార్డుల సరిహద్దులపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు మరియు అభ్యంతరాలను 7 రోజుల వ్యవధిలో, ప్రతిపాదిత వార్డుల సరిహద్దులను పరిశీలించి,



అనగా 05-09-2026 నుంచి 11-09-2026 వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం వార్డుల సరిహద్దుల వివరణతో కూడిన ఫారం నెం.1 / రూల్ 4(ఐ) నోటిఫికేషన్ ప్రతులను జిల్లా కలెక్టర్ కార్యాలయం - నంద్యాల, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం - నంద్యాల, తహసీల్దార్ కార్యాలయం - నంద్యాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం - నంద్యాల, ఎంపీడీవో కార్యాలయం - నంద్యాల, హెడ్ పోస్టాఫీసు మరియు నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

నంద్యాల పురపాలక సంఘ పరిధిలోని ప్రజలు తమకు ఏవైనా సలహాలు, సూచనలు లేదా అభ్యంతరాలు ఉంటే వాటిని సంబంధిత ఆధారాలతో సహా 05-09-2026 నుంచి 11-09-2026 లోపు మున్సిపల్ కమిషనర్, నంద్యాల పురపాలక సంఘం కార్యాలయంలో లిఖితపూర్వకంగా సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు. వార్డుల పునర్విభజన ప్రక్రియలో నిర్దేశిత నిబంధనలు, నోటిఫికేషన్లో పేర్కొన్న విధివిధానాలు మరియు గడువును కచ్చితంగా పాటిస్తూ, ప్రజల నుంచి అందే అభిప్రాయాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తును

## తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులదే: మంత్రి ఫరూక్.

**నాణ్యమైన విద్యతో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాలి.**
**విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు ఉపాధ్యాయులు - కలెక్టర్ రాజకుమారి.**
**జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మంత్రి, జిల్లా కలెక్టర్.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. విద్యార్థుల్లో జ్ఞానం, క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాల్గొని ఉత్తమ సేవలు అందించిన 45 మంది ఉపాధ్యాయులను సత్కరించి అవార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ, భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త, మహోన్నత విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారి ప్రతిభను గౌరవిస్తూ అవార్డులతో సత్కరించడం సంతోషకరమైన విషయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన, పౌష్టికాహారం అందించేందుకు మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని మంత్రి సూచించారు.

ప్రస్తుత సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా, కమ్యూనికేషన్ రంగాల్లో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. రాయలసీమ ప్రాంతాల్లో విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. నంద్యాల జిల్లా ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చెందుతూ డిగ్రీ, ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్ తదితర ఉన్నత విద్యా సంస్థలకు కేంద్రంగా మారిందన్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు, వారి కుటుంబ సభ్యులకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ముఖ్యంగా తల్లులు చేసిన త్యాగాలు, కష్టాలు అభినందనీయమని, వారి కృషికి తగిన ఫలితంగా విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధితో పాటు సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు.

ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారు

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ,"ఉపాధ్యాయుడు ఒక శిల్పి వంటివారని, శిల్పి ఒక రాయిని అందమైన శిల్పంగా మలిచినట్లే, ఉపాధ్యాయులు విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారు" అని పేర్కొన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆకాంక్ష మేరకు ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతి గది నాలుగు గోడల మధ్య బోధన చేస్తున్నప్పటికీ, వారి కృషి దేశ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందన్నారు. ప్రతి విద్యార్థిని సమాన దృష్టితో చూడాలని, ముఖ్యంగా స్లో లెర్నర్స్‌పై ప్రత్యేక శ్రద్ధ, ప్రేమ చూపిస్తూ వారి అభ్యసనా సామర్థ్యాన్ని పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. నంద్యాల జిల్లాలో స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ విభాగాల్లో మంచి వర్క్ కల్చర్ ఉందని కలెక్టర్ ప్రశంసించారు. విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య మరింత మెరుగైన సమన్వయం, సాన్నిహిత్యం అవసరమన్నారు.

### విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, మన బడి-మన భవిష్యత్తు, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ, పీఎం శ్రీ పాఠశాలలు వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తున్నామని వివరించారు. విద్యార్థుల్లో కేవలం విద్యా సామర్థ్యం మాత్రమే కాకుండా మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాఫ్ట్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్‌ను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. "నేను చేయలేను" అనే భావన విద్యార్థుల్లో రాకుండా వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. విద్యార్థులను కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం చేయకుండా ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌లోనూ ప్రోత్సహించాలని తెలిపారు. విజయంతో పాటు ఓటమిని కూడా సమర్థంగా ఎదుర్కొనే మానసిక స్థైర్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించాలన్నారు.

### మెడిసిన్, ఇంజనీరింగ్‌తో పాటు అన్ని అవకాశాలపై అవగాహన కల్పించాలి

10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ అనంతరం విద్యార్థులకు అందుబాటులో ఉన్న వివిధ విద్యా, ఉద్యోగ అవకాశాలపై ఉపాధ్యాయులు నిరంతరం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల లక్ష్యాలను కేవలం మెడిసిన్, ఇంజనీరింగ్‌కే పరిమితం చేయకుండా సివిల్ సర్వీసెస్, ఇతర పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, పరిశోధన రంగాల వైపు కూడా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేయకుండా యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించేలా, పీహెచ్‌డీ, పరిశోధన, శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేలా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. విద్యార్థులకు అన్ని రంగాలపై అవగాహన, మంచి పట్టు కల్పించడం ద్వారా వారి కెరీర్‌కు బలమైన పునాది వేయవచ్చన్నారు.

### విద్యా ఫలితాలను మరింత మెరుగుపరచాలి

10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో నంద్యాల జిల్లా ర్యాంకును మరింత మెరుగుపరచేందుకు విద్యా సంవత్సరం ప్రారంభమైన మొదటి రోజు నుంచే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులకు ఎలాంటి సందేహాలు లేకుండా నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా, సాధ్యమైనంత వరకు 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. సాధారణ విధుల్లో భాగంగా పనిచేయడమే కాకుండా విద్యార్థుల అభ్యున్నతికి ప్రత్యేక కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు మండలం కొట్టాల చెరువు పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను కేవలం 5-10 నుంచి 135కు పెంచిన ఉపాధ్యాయుడి సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పురస్కారాలు అందుకున్న 45 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంత్రి, కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పి. జనార్దన్ రెడ్డి, డిఐఈఓ శంకర్ నాయక్, ఉపాధ్యాయులు, పురస్కార గ్రహీతలు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.










# చిన్నపాటి ఘర్షణ.. యువకుడి ప్రాణం బలి..!

పాణ్యం సెప్టెంబర్ 05 పల్లె వెలుగు : మండల కేంద్రంలోని బోయపేట చెరువుకట్ట సమీపంలో ఇద్దరి మధ్య చోటుచేసుకున్న చిన్నపాటి ఘర్షణ



తీవ్ర విషాదానికి దారితీసింది.ఈ ఘటనలో గోరుకంటి బాలు (19) తీవ్రంగా గాయపడి మృతి చెందగా,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే ఘర్షణకు అసలు కారణాలు ఏమిటి? ఘటనలో ఎంతమంది పాల్గొన్నారు? అనే విషయాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి రావాల్సి ఉంది.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. యువకుడి మృతితో కుటుంబ సభ్యులు, బంధువుల్లో విషాదం నెలకొంది.

# జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కుష్టు వ్యాధిపై వైద్య అధికారి డాక్టర్ రాధాబాయి అవగాహన సదస్సు.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఎం సి హెచ్ బ్లాక్ నందు జిల్లాలోని అందరూ పీహెచ్ సి మరియు యూ పి హెచ్ సి వైద్యాధికారులకు జిల్లా ఆరోగ్య వైద్యాధికారి( ఎఫ్ ఏ సి ) మరియు జిల్లా కుష్ఠ, ఎయిడ్స్ మరియు క్షయ నివారణ అధికారి ఎం శారదా బాయి లేప్రసీ కేసు డిటెక్షన్ కాంపెయిన్ గురించి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందరంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శారద భాయ్ మాట్లాడుతూ ఈ సర్వేలో భాగంగా ఈ నెల 11 నుండి 24 వరకు ( 1322 టీమ్స్)ఒక ఆశ మరియు ఒక మేల్ వాలంటీర్ ఇంటింటికి వెళ్ళి అందరి కుటుంబ సభ్యులను, ఆడ వారికి ఆశ,మగవారికి మేల్ వాలంటీరు మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణలో జరపబడుతుంది. అనుమానిత వ్యాధిగ్రస్తులను పి హెచ్ సి / యు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ కు రెఫెర్ చేయడం జరుగుతుంది. మెడికల్ ఆఫీసర్ వ్యాధి నిర్ధారణ చేసి, గుర్తించిన వ్యాధిగ్రస్తులకు , బహుళ ఔషధ చికిత్స ఉచితంగా పూర్తికాలం ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి నంద్యాల జి జి హెచ్ డెర్మటాలజిస్ట్ హాజరై హన్సెన్ డిసీజ్ గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. డిపిఎమ్ఓ శ్రీనివాసులు , డాక్టర్ అంకిరెడ్డి , ఎన్ సి డి పి ఓ అనిల్ కుమార్ ఉ కంతారావ్ మరియు డి ఎం ఓ టీ.తేజేశ్విని , డి పి ఎం ఓ వెంకటరమణ పాల్గొనడం జరిగింది.

# ఘనముగా జోహార్స్ కాలేజ్ ఆఫ్

## ఎడ్యుకేషన్, నందు ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని స్థానిక జోహార్స్ ఆఫ్ ఎడ్యుకేషనల్




నందు డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జోహార్ కళాశాలలో ప్రిన్సిపాల్ .డా.జోహార్ హుస్సేన్ ఆధ్వర్యం లో సహ ఉపాధ్యాయులు, ట్రైనీ టీచర్స్ ( విద్యార్థుల) సమక్షంలో ఘనముగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గారైన జోహార్ హుస్సేన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో , ఆదర్శవంతంగా, సామాజిక విలువలను పాటిస్తూ , నీతి నిజాయితీ తో జీవించాలని, తెలియచేశారు . ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు , ఏ గోపాల కృష్ణ , కె. కొండారెడ్డి , సిహెచ్. సంపత్ కుమార్, పి చంద్రయ్య , జి.శ్యామల ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు మరియు సమాజంలో ఉపాధ్యాయుని ప్రాముఖ్యతను గూర్చి తెలియజేశారు.

# కేజీబీవీ లో వైభవోపేతంగా ఉపాధ్యాయ దినోత్సవవేడుకలు

దొర్నిపాడు సెప్టెంబర్ 5 పల్లె వెలుగు న్యూస్ మండలంలోని అమ్మిరెడ్డి నగర్ గ్రామంలో గలకస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో (ఖ+దీఎ) ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా మాజీ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లిరాధాకృష్ణన్చిత్రపటానికి పూలమాలలువేసినివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యాలయ



ప్రత్యేకాధికారిణి(రాూ)జయమణిఉపాధ్యాయులుమాట్లాడుతూ తల్లి ,తండ్రి, గురువు, దైవం అన్నారు ,తల్లిదండ్రుల తర్వాత అంతటిస్థానంసంపాదించుకునేది విద్యనుబోధించిన గురువులు అన్నారు,సమాజనిర్మాణంలోఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడారు. విద్యార్థులకు కేవలం పాఠాలు అందించడమేకాకుండవారినిఉత్తమపౌరులుగతీర్చిదిద్దడమే ఉపాధ్యాయులముఖ్యఉద్దేశమని పేర్కొన్నారు. ఈవేడుకల్లో భాగంగావిద్యార్థినులునిర్వహించినసాంస్కృతికకార్యక్రమాలుఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థులేస్వయంగఉపాధ్యాయులపాత్రలుపోషించి(రావశ్రీట-+శీజవతీఅఖఅషెవ)అలరించారు. అనంతరంఉపాధ్యాయులనువిద్యార్థినులుఘనంగా సత్కరించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# గ్రామోత్సవంతోఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



దొర్నిపాడు సెప్టెంబర్ 5 పల్లె వెలుగున్యూస్ కృష్ణాష్టమి పండుగ వేడుకలను పురస్కరించుకొని దొర్నిపాడు గ్రామంలో శుక్ర , శనివారం రెండు రోజులు కృష్ణాష్టమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో యాదవ సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, శుక్రవారం గోపూజ, గణపతి పూజ పారాయణము రాత్రి భజన కార్యక్రమా లు అదేవిధంగా శనివారం శ్రీకృష్ణ జన్మదినం వేడుకలను చిన్నారు లు శ్రీకృష్ణునివేషధారణలతో ప్రజలను ఆకట్టుకునేలా నృత్యాలు చేశారు,పూజల అనంతరం ఉట్టి కొట్టే వేడుక భక్తుల, ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు శనివారం సాయంత్రం శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహంతో యువకులు నృత్యాలుచేస్తూ గ్రామోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజలు ,కమిటీ సభ్యులు యువకులు పాల్గొన్నారు

# 16 గ్రామ పంచాయతీలలో ప్రత్యేక గ్రామ సభలు

రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం మండలంలోని శ్రీరంగాపురం, డి కొట్టాల కొండ




మాయపల్లి ఎల్లా వత్తుల,, బీరవోలు, కోటకొండ, చిలకలూరు, నరసాపురం చిత్రేనిపల్లె, హరినగరం, అలమూరు, పెరూరు, యెర్రగుడిదిన్నె, చిన్నకంబలూరు, పెద్దకంబలూరు, ముత్తలూరు గ్రామ పంచాయతీలలో శనివారం ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు.

ఈ గ్రామ సభలలో జాజ/రూ/దీజ ఓటర్ల గుర్తింపు మరియు ధృవీకరణకు సంబంధించిన సవరించిన ఓటర్ల జాబితాలను గ్రామ సభ ముందు ఉంచి, ప్రజల సమక్షంలో పరిశీలన మరియు ధృవీకరణ ప్రక్రియ నిర్వహించారు. గ్రామ సభలో వచ్చిన అభ్యంతరాలు, సూచనలను నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు. ప్రత్యేక అధికారులు గ్రామ సభలకు హాజరై ధృవీకరణ ప్రక్రియను పర్యవేక్షించారు. గ్రామ సభల్లో ఎంపీడీవో భాగ్యలక్ష్మి ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణజయంతిసందర్భంగాబండలాగుడు పోటీలు



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ రామిరెడ్డి

దొర్నిపాడు సెప్టెంబర్ 5 పల్లె వెలుగు న్యూస్ మండలకేంద్రం దొర్నిపాడులో శ్రీకృష్ణాష్టమిపండుగ సందర్భంగ గ్రామానికి చెందిన యువకులు వృషభరాజముల బండలాగుడు పోటీలను ఏర్పాటుచేశారు, ఈ పోటీలనుశనివారం దొర్నిపాడు ఇన్చార్జి ఎస్ఐ రామిరెడ్డి ఆరు పండ్ల విభాగంఎడ్ల బండలాగుడు పోటీలను ప్రారంభించారు ఈసందర్భంగా ఎస్ఐ రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు ఎలాంటి సంఘటనలు ఘర్షణలుచోటు చేసుకోకుండా ప్రశాంతంగా రైతు సోదరులు ఈ పోటీలను జరుపుకోవాలని ఆయన అన్నారు,ఇందులో భాగంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.30వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు, రూ.7వేలు, రూ.5వేలు, రూ.4వేలు, రూ.3వేలు, రూ.2వేల నగదు బహుమతిని అందజేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు, గెలిపొందిన వాటికివరుసగా9బహుమతులను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ కమిటీ సభ్యులు రైతు సోదరులు ప్రజలు పాల్గొన్నారు

# నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బుడ్డా

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 5 : శ్రీశైలం నియోజకవర్గం లో కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన భవనాలను ఎమ్మెల్యే బుడ్డా





రాజశేఖర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. బండి ఆత్మకూరు కస్తూరిబా జూనియర్ కళాశాలలో ఒక కోటి 63 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, రాధాకృష్ణన్ చేసిన సేవలను కొనియాడారు. కస్తూరిబా జూనియర్ కళాశాలలో నూతన భవనాల ఏర్పాటు వల్ల విద్యార్థినులకు మంచి వసతులు ఏర్పడ్డాయని, విద్యార్థినిలు కష్టపడి చదివి ఉన్నత



స్థాయిలో స్థిరపడాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి బండి ఆత్మకూరు వచ్చిన సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యూనిట్ జాకీర్ ఖాన్, బూత్ కన్వీనర్ అంజద్ ఖాన్, మహ్మద్, తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి, ట్రాన్స్కో ఏ ఈ కంబగిరి, కస్తూరిబా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అనురాధతోపాటు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**గోకులం షెడ్డుకు భూమి పూజ**

బండి ఆత్మకూరులో గోకులం షెడ్డు నిర్మాణానికి గాను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లె పండుగ 3.0 ద్వారా మంజూరు అయిన మినీ గోకులం షెడ్డు కు ఎమ్మెల్యే పూజలు నిర్వహించి చెడు నిర్మాణానికి గాను భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విబిజి రాంజీ ఏపీవో డాక్టర్ వసుధారెడ్డి, తాసిల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీవో గాయత్రి, వి బి జి రాంజీ సిబ్బంది పాల్గొన్నారు.

**ఆత్మకూరులో**

ఆత్మకూరులో కోటీ 60 లక్షల రూపాయలతో కస్తూరిబా జూనియర్ కళాశాలలో నిర్మించిన నూతన భవనాలను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# 22-ఏ జాబితా నుంచి భూములను తొలగించాలి

**బీజేపీ మహాధర్నాకు కీసర డివిజన్ నుంచి భారీ తరలింపు**

కీసర, సెప్టెంబర్ 5: అక్రమంగా 22-ఏ జాబితాలో చేర్చిన కోట్లాది రూపాయల విలువైన భూములను ఆ జాబితా నుంచి తొలగించి రైతులు, పేదలు, భూమి యజమానులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు కీసర డివిజన్ నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కీసర డివిజన్ అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తెలంగాణ రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు నాయకత్వంలో మహాధర్నా నిర్వహించారు. 22-ఏ జాబితాలో అక్రమంగా చేర్చిన భూములను వెంటనే తొలగించాలని, భూమి యజమానులకు హక్కులు కల్పించాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. మేడ్చల్ ప్రాంతంలో 22-ఏ జాబితా కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు న్యాయం జరిగే వరకు రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. బాధితులకు విముక్తి కల్పించే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని





స్పష్టం చేశారు.

"నా పార్లమెంట్ పరిధిలో ఏ ఒక్కరి కాలికి ముల్లు గుచ్చుకున్నా.. నా పంటితో ఆ ముల్లును తీసే వ్యక్తిత్వం నాది" అంటూ బాధితులకు ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు. రైతులు, భూమి యజమానుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లాల తిరుమల్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా సెక్రటరీ బోడ శ్రీనివాస్‌రావు, జిల్లా నాయకులు దొబ్బల శ్రీశైలం, ఏలూరు సత్యనారాయణ, జిల్లా బీసీ మోర్చా కార్యదర్శి అబ్రబోయిన జంగాలు, డివిజన్ ప్రధాన కార్యదర్శులు నల్ల వెంకటరెడ్డి, అబ్రబోయిన నాగరాజ్, శక్తి కేంద్ర ప్రముఖ్ కోల మల్లేష్ యాదవ్, సింగిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మండల నాయకులు సరే సత్యనారాయణ, అన్నోజిగూడ మల్లారెడ్డి, గవ్వల వీరస్వామి, తర్రే కృష్ణ యాదవ్, బత్తుల ఆంజనేయులు, బోయిని రాంబాబు, జిన్నారం వేణు, సందీప్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల పునర్విభజన ముసాయిదా ప్రచురణ

- 11వ తేదీ వరకు సలహాలు, సూచనలు, అభ్యంతరాల స్వీకరణ
- కర్నూలు 42, పాణ్యం 22, కోడుమూరు 4 వార్డులు
- 14న తుది వార్డుల పునర్విభజన ప్రకటన
- కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో వార్డుల పునర్విభజనకు సంబంధించి ప్రతిపాదిత ముసాయిదాను ప్రభుత్వం నిర్దేశించిన తాజా షెడ్యూల్ ప్రకారం ప్రచురించినట్లు కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌లో వార్డుల పునర్విభజన ప్రతిపాదిత ముసాయిదాను ప్రచురించి, నోటీసు బోర్డులో ఉంచారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. 2011 జనాభా లెక్కల ఆధారంగా ప్రస్తుతం ఉన్న 52 ఎన్నికల వార్డులను 68 వార్డులుగా పునర్విభజిస్తూ ప్రతిపాదిత ముసాయిదాను రూపొందించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదిత ముసాయిదా ప్రకారం కర్నూలు నియోజకవర్గ పరిధిలో 42 వార్డులు, పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు అర్బన్ పరిధిలో 22 వార్డులు, కోడుమూరు నియోజకవర్గ పరిధిలో 4 వార్డులు ఉండనున్నాయని వెల్లడించారు. భౌగోళిక పరిస్థితులు, పరిపాలనా సౌలభ్యం, స్థానిక అవసరాలు తదితర అంశాలను






పరిగణనలోకి తీసుకొని వార్డుల సరిహద్దులను ప్రతిపాదించినట్లు తెలిపారు. ముసాయిదాపై ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు తమ సలహాలు, సూచనలను ఈ నెల 11వ తేదీలోగా నగరపాలక సంస్థ కార్యాలయంలోని పట్టణ ప్రణాళిక విభాగంలో సమర్పించవచ్చని సూచించారు. గతంలో ప్రకటించిన గడువును వాయిదా వేసి ప్రభుత్వం తాజాగా సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసిన నేపథ్యంలో కొత్త గడువు ప్రకారం అభిప్రాయాలను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన తాజా షెడ్యూల్ ప్రకారం 12వ తేదీన స్వీకరించిన అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి, 13వ తేదీన వాటిపై పరిష్కార ప్రక్రియ చేపడతారు. అనంతరం 14వ తేదీన 68 వార్డులతో కూడిన తుది వార్డుల పునర్విభజనను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించనున్నటు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని పారదర్శకంగా పునర్విభజన ప్రక్రియను పూర్తి చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ శబ్నం శాస్త్రీ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, సూపరింటెండెంట్ సుబ్బన్న, సిబ్బంది శ్రీనివాసులు, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

# రుద్రవరం ఆదర్శ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

**ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న పి.డి. శ్రీనివాసులకు ఘన సన్మానం**

రుద్రవరం. పల్లె వెలుగు : ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, మహోన్నత విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన చిత్ర పటానికి ఘన నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువుల పట్ల గౌరవం, కృతజ్ఞతాభావాన్ని చాటుకుంటూ ఉపాధ్యాయులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక ఆటలు, ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.

విద్యార్థులు తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, నైతికతలను అలవర్చుతూ వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.

అనంతరం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి.డి. శ్రీనివాసులు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికై, కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖాధికారి



జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారం స్వీకరించడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. క్రీడా రంగంలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ, పాఠశాలకు అనేక విజయాలు అందించడంలో పి.డి. శ్రీనివాసులు చేసిన కృషిని ఈ సందర్భంగా అభినందించారు. ఆయనకు లభించిన ఈ పురస్కారం పాఠశాలకే గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ రజనీ, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. గురువు ఒక పాఠం చెప్పేవారు మాత్రమే కాదు... విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి, విజయానికి బాటలు వేసే స్ఫూర్తిదాత అని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి అందరినీ ఆకట్టుకునేలా టీచర్స్ కు సన్మానం చేశారు. అనేక గేమ్స్ కూడా నిర్వహించారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే.

**ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి.**

ఆదోని (పల్లె వెలుగు): రాబోయే స్థానిక సంస్థల



ఎన్నికల్లో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం జీఓ జారీ చేసిందని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీలకు రిజర్వేషన్ల విషయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తోందన్నారు.

గతంలో స్థానిక సంస్థల్లో అమల్లో ఉన్న 34 శాతం బీసీ రిజర్వేషన్లను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 42 శాతానికి పెంచుతూ జీఓ జారీ చేశారని, అయితే ఆ నిర్ణయం న్యాయస్థానాల్లో నిలబడదని తెలిసినా రాజకీయ ప్రయోజనాల కోసం అలా చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. అనంతరం కోర్టు తీర్పుల కారణంగా బీసీల రిజర్వేషన్లు 24 శాతానికి పరిమితమయ్యాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించిన సమయంలో కేవలం 24 శాతం రిజర్వేషన్లతో బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్లను తిరిగి 34 శాతానికి పెంచేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుందని తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులతో బీసీలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగానే నిర్ణయం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో రాష్ట్ర జనాభాలో బీసీల జనాభా సుమారు 50.4 శాతంగా ఉన్నట్లు ప్రాథమికంగా వెల్లడైందని ఎమ్మెల్యే తెలిపారు. పూర్తి స్థాయి వివరాలు అందుబాటులోకి వస్తే బీసీల జనాభా 60 శాతానికి పైగా ఉండే అవకాశం ఉందన్నారు. బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో 132 బీసీ కులాలు ఉన్నాయని, ఇంత పెద్ద సంఖ్యలో జనాభా ఉన్న బీసీలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత దక్కాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "సమాజంలో బీసీలు సగానికి పైగా ఉంటే.. రాజకీయ ప్రాతినిధ్యంలో కూడా వారికి తగిన వాటా దక్కాలి. బీసీలకు కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా అధికారంలో భాగస్వాములుగా అవకాశం కల్పించాలి" అని ఎమ్మెల్యే అన్నారు.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీసీల రాజకీయ సాధికారతకు మరో ముందడుగు అని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి పేర్కొన్నారు. బీసీల హక్కులు, ప్రాతినిధ్యం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

# భజనలు.. చిందులు.. ఉట్టి కొట్టడంతో సందడిగా కృష్ణాష్టమి

- **గజ్జహళ్లిలో భక్తి పారవశ్యంతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు**
- **కృష్ణుడు, రాధ, గోపికల వేషాల్లో చిన్నారుల సందడి**
- **గజ్జహళ్లి పురవీధుల్లో కృష్ణ నామస్మరణ మార్మోగింది**

హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 05 గజ్జహళ్లి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో హరే శ్రీనివాస భజన మండలి సభ్యులు భజనలు నిర్వహిస్తూ ప్రత్యేక పూజలు చేశారు.

శనివారం సాయంత్రం శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శ్రీకృష్ణుని చిత్రపటాన్ని ఊరేగింపుగా గ్రామ పురవీధుల గుండా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని భక్తులను, గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నారు.



హరే శ్రీనివాస భజన మండలి సభ్యులు భజనలు చేస్తూ, భక్తి పారవశ్యంతో చిందులు వేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం స్థానిక



బస్టాండ్ వద్ద శ్రీకృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులతో ఉట్టి కొట్టించే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల ఉత్సాహం, వారి విన్యాసాలు అక్కడికి చేరుకున్న వారందరినీ ఆకట్టుకున్నాయి.

అనంతరం భక్తులు, భజన మండలి సభ్యులు తిరిగి శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి చేరుకోవడంతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఊరేగింపు ముగిసింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు.

- **నేషనల్ హైవే పక్కన హోటళ్లపై తూనికల శాఖ ఆకస్మిక తనిఖీలు.**
- **హోటల్ యాజమాన్యాలకు నంద్యాల జిల్లా ఇన్‌స్పెక్టర్ అనిత హెచ్చరిక.**

పల్లె వెలుగు సిరివెళ్ల. నేషనల్ హైవే పక్కన ఉన్న హోటళ్లలో వినియోగదారుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో నంద్యాల జిల్లా తూనికల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆళ్లగడ్డ పరిధిలోని సిరివెళ్లలో నేషనల్ హైవే పక్కన ఉన్న పలు హోటళ్లను నంద్యాల జిల్లా తూనికల శాఖ ఇన్‌స్పెక్టర్ అనిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హోటళ్లలో విక్రయిస్తున్న ప్యాకేజ్డ్ వస్తువులపై ముద్రించిన ఎమ్మార్పీ (ఎం.ఆర్.పి) ధరలు, వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్న



ధరలను అధికారులు పరిశీలించారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు వస్తువులను విక్రయించడం చట్టవిరుద్ధమని హోటల్ యాజమాన్యాలకు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఇన్‌స్పెక్టర్ అనిత మాట్లాడుతూ.. నేషనల్ హైవే పక్కన ఉన్న హోటళ్లలో వినియోగదారులను ఇబ్బందులకు గురిచేసే విధంగా ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే హోటల్ యాజమాన్యాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవాలని, ఎమ్మార్పీ కంటే అధికంగా ధర వసూలు చేస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. నేషనల్ హైవే పరిధిలోని హోటళ్లు, వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఇన్‌స్పెక్టర్ అనిత తెలిపారు.

# అభయ ఆంజనేయస్వామి 4వ వార్షికోత్సవం.

**ముఖ్య అతిథిగా పాల్గొన్నఉమాపతి నాయుడు**



ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు ఆదోని పట్టణంలోని వెంకన్నపేట్ ఏరియాలో అభయ ఆంజనేయస్వామి 4వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అభయ ఆంజనేయస్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారుల సందడి.. శ్రీకృష్ణుడి వేషధారణలో అలరించిన పోతిరెడ్డి కుటుంబ చిన్నారులు



పోరుమామిళ్ల, సెప్టెంబర్ 5 (పల్లె వెలుగు) కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని పోరుమామిళ్ల కాపు వీధిలో నిర్వహించిన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మనవళ్లు మయూక్ రెడ్డి (4), మీత్ రెడ్డి (4), మనవరాలు ఏకాంక్ష రెడ్డి (1) శ్రీకృష్ణుడు, శ్రీకృష్ణుడి వేషధారణలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులు ప్రదర్శించిన వేషధారణ, కార్యక్రమంలో వారి సందడి సందర్శకులను ఆకట్టుకుంది. చిన్నారుల ప్రదర్శనను చూసిన పలువురు సందర్శకులు వారిని అభినందిస్తూ మెచ్చుకున్నారు. వేడుకల సందర్భంగా కాపు వీధిలో పండుగ వాతావరణం నెలకొంది

# ఏబీవీపీ కడప విభాగ్ కన్వీనర్‌గా యర్రబల్లి అభిలాష్...

కాశినాయన, సెప్టెంబర్ 5 (పల్లె వెలుగు ) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్




(ఏబీవీపీ)ఆధ్వర్యంలో మచిలీపట్నంలో సెప్టెంబర్ 4,5 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో కాశినాయన మండలానికి చెందిన యర్రబల్లి అభిలాష్ ను కడప--అన్నమయ్య రెండు జిల్లాల విభాగ్ కన్వీనర్‌గా నియమించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపొందింపు, విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అభిలాష్ ఏబీవీపీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. విద్యార్థుల హక్కుల కోసం పలు కార్యక్రమాలు, ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ సంస్థ బలోపేతానికి కృషి చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన విభాగ్ కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ.. కడప, అన్నమయ్య జిల్లాల పరిధిలో ఏబీవీపీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడం, విద్యార్థులను సంఘటితం చేయడం, విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలను బలోపేతం చేయడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఏబీవీపీ రాష్ట్ర శాఖకు, సంభాగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయి సత్యనారాయణ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2018 నుంచి ఏబీవీపీలో పనిచేస్తున్నానని, గతంలో పోరుమామిళ్ల నగర కార్యదర్శిగా, బద్వేలు భాగ్ కన్వీనర్‌గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, కడప జిల్లా కన్వీనర్‌గా, రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్‌గా వివిధ బాధ్యతలు నిర్వహించినట్లు అభిలాష్ తెలిపారు. ప్రస్తుతం కడప--అన్నమయ్య జిల్లాల విభాగ్ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. విభాగ్ పరిధిలోని విద్యారంగ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ప్రత్యక్ష దైవం గురువు.

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని ప్రాథమిక



పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజిక సేవకర్త మార్గదర్శకులు గద్వాల రామకృష్ణ, చింతకుంట్ల శ్రీనివాసులు, వి ఆర్ ఓ అక్బర్ పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయుల ను ఘనంగా సత్కరించి వస్త్రాలు అందజేశారు. అలాగే కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లను అందజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాకర్ల పుల్లయ్య, , మా రెడ్డి వెంకటేశ్వర్లు, కాకర్ల శివ, మా రెడ్డి సుబ్రహ్మణ్యం, కుంచపు శ్రీనివాసులు, గుద్దేటి నాగరాజు, దమాల చందు,వినీల, పెదిమి వెంకటరమణ, పన్నెంగి సుబ్బయ్య, అంగన్వాడి టీచర్లు చౌడేశ్వరి ,కళావతి, పలువురు పాల్గొన్నారు.

## మహానందిలో సినీ నటుడు శ్రీకాంత్ పూజలు



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ పూజలు నిర్వహించారు. శనివారం వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి శేష వస్త్రంతో సత్కరించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో రాజభవన్ ప్రత్యేక ప్రధానకార్యదర్శి

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ప్రత్యేక



ప్రధానకార్యదర్శి జీ. అనంతరామ్ ఐఏఎస్ తన కుటుంబ సభ్యులతో పూజలు చేశారు. శనివారం రాత్రి ఆయనకు తహసీల్దార్ పీ.రమాదేవి దేవస్థానం పర్యవేక్షకులు సుబ్బా రెడ్డి, , అటవీశాఖ డీఆర్వో హైమావతి, పండితులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం అధికారులు శేష వస్త్రంతో ఆయనను సత్కరించగా, వేద పండితులు రవి శంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బాలుడిని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

### కాళ్లు విరిగి తీవ్ర గాయాలు.. నంద్యాలలో చికిత్స

పాణ్యం సెప్టెంబర్ 5 పల్లె వెలుగు : మండల కేంద్రంలో శనివారం సాయంత్రం రోడ్డు




ప్రమాదం చోటుచేసుకుంది. విజయానికేతన్ పాఠశాలలో మొదటి తరగతి చదువుతున్న బాలుడు రోడ్డు దాటుతుండగా, వెనుక వైపు నుంచి వచ్చిన నంద్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలుడి రెండు కాళ్లకు తీవ్ర గాయాలై, ఎముకలు విరిగినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే బాలుడు తీవ్ర నొప్పితో బోరున విలపించడంతో స్థానికులు, కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.
కుటుంబ సభ్యులు వెంటనే బాలుడిని నంద్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడు అక్కడ చికిత్స పొందుతున్నాడు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం..


పల్లె వెలుగు దినపత్రిక గడివేముల నవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరియు జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ వారి సహాయం తో పశు ఆరోగ్య శిబిరంలో భాగంగా,




బుజునూరు గ్రామంలో ఒక శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరానికి జేఎస్‌డబ్ల్యూ నుండి శ్రీ భాస్కర్, స్థానిక నాయకులు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ( వీఏఎస్ ) డాక్టర్ సాయి హరిణి మరియు (ఏ ఏహెచ్) బృందం గ్రామంలోని మూగజీవాలకు రోగాల బారిన పడకుండా వాటి ఇసుజురాల నుండి ఏ విధంగా కాపాడుకోవాలి గాలి కుండ్లు మొదలగున వాటిపై పశువుల యజమానులకు పలు సూచనలు తెలియజేశారు,
ఈ శిబిరంలో, లంపీ స్కిన్ డిసీజ్ (చర్మపు గడ్డల వ్యాధి) మరియు ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పశువులకు చికిత్స అందించారు. నులిపురుగుల నివారణ కూడా చేపట్టారు, మరియు మాస్టిటిస్ (పొదుగు వాపు) మరియు ఇతర అనారోగ్యాలతో బాధపడుతున్న పశువులకు చికిత్స అందించారు. చికిత్స పొందిన అన్ని జంతువులకు అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మూగజీవాల పశువుల యజమానులు పాల్గొన్నారు..

## ఆదోని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం.

- 70 కోట్లతో బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ అభివృద్ధి.
- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి.


GOVERNMENT OF ANDHRA PRADESH
ADONI MUNICIPALITY
ADONI MUNICIPAL COUNCIL 150 Years 1865
NAME OF WORK:
Providing Permanent restoration for 3110 ML capacity SS Tank at Basapuram in Adoni Municipality, Kurnool Dist., Andhra Pradesh
Project Cost: - Rs. 70.00 Cr
Title
Estimate, data's, Lead Statement and Drawings
NACECO Infrastructure
Plot No. - 15, Road No. - 4, Lotus Land Mark, Vijayawada-3, Phone :- 9949803459, 9642903459

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణ ప్రజల తాగునీటి అవసరాలకు శాశ్వత పరిష్కారం చూపడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి తెలిపారు.
విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదోని తాగునీటి అవసరాలకు బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ప్రధాన ఆధారమని, తుంగభద్ర



నుంచి వచ్చే నీటిని అక్కడ నిల్వ చేసి పట్టణంతో పాటు గ్రామాలకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, తుంగభద్రలో నీటి లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ నీటి వనరుగా రాష్ట్రాలన్ని పూర్తిగా శుభ్రం చేసి నీటిని నిల్వ చేసుకునేలా అభివృద్ధి చేశామని చెప్పారు. ఈ చర్య వల్ల ప్రస్తుత నీటి కొరత సమయంలో ఆదోని ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోందన్నారు.
బసాపురం ట్యాంకు గోడలు పలుమార్లు దెబ్బతినడంతో నీరు వృథాగా పోతున్న విషయాన్ని అసెంబ్లీలో పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మంత్రులను కలిసి సమస్యను వివరించానని తెలిపారు. దీనిపై ప్రభుత్వం 70 కోట్లతో బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను శాశ్వతంగా అభివృద్ధి చేసేందుకు అనుమతులు ఇచ్చిందన్నారు.
నిపుణుల సలహాలతో ట్యాంకు నిర్మాణం, ప్రహరీ గోడలు, నీటి నిల్వ సామర్థ్యం, భవిష్యత్తులో పెరగనున్న నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డి పి ఆర్) సిద్ధం చేశామని తెలిపారు. ఈ డీపీఆర్‌ను ప్రభుత్వానికి పంపుతున్నామని, చీఫ్ ఇంజనీర్ పరిశీలన అనంతరం తుది ఆమోదం లభించిన వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఆదోని జనాభా, నీటి అవసరాలు పెరుగుతున్నందున మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను కూడా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరుతున్నామని, దీనిపై సానుకూల హామీ లభించిందని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో స్థలాన్ని గుర్తించి మరో ట్యాంక్‌కు సంబంధించిన ప్రతిపాదనలను కూడా ప్రభుత్వానికి పంపుతామని చెప్పారు.రామ్ జల, బసాపురం ట్యాంకులతో పాటు మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను ఏర్పాటు చేసి ఆదోని ప్రజలకు భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## వైభవంగా శ్రీ రామకృష్ణ విద్యాలయం పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం.

### 1956లో ప్రారంభించబడిన శ్రీ రామకృష్ణ విద్యాలయం 70 వసంతాల పండుగ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. స్వాతంత్ర్య



సమరయోధులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గా సేవలందించిన నివర్తి వెంకటసుబ్బయ్య స్థాపించిన పాఠశాల శ్రీ రామకృష్ణ విద్యాలయం 70 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం పట్టణంలో వైభవంగా నిర్వహించారు.
పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియం దగ్గర నుండి పూలతో అలంకరించిన గురు వందన రథం పై ఉపాధ్యాయులను కూర్చోబెట్టి రథానికి తాళ్లు కట్టి భారీగా హాజరైన పూర్వ విద్యార్థులు లాగుతూ ఊరేగింపుగా, మేళ తాళాలతో సంజీవ్ నగర్ లో ఉన్న పాఠశాల వద్దకు చేరుకున్నారు. దారి పొడవునా గురువందన రథం పై పూల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులకు పాఠశాల వద్ద పూర్ణకుంభ స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు.
పాఠశాలలో తాము చదువుకున్న సమయంలో నిర్వహించిన విధానంలో ప్రార్థన నిర్వహించారు. మా తెలుగు తల్లికి మల్లెపూదండ సామూహికంగా ఆలాపించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్,పాఠశాల వ్యవస్థాపకులు నివర్తి వెంకటసుబ్బయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.
1974 లో ప్రారంభమైన పదవ తరగతి బ్యాచ్ తో కలిసి దాదాపు 50 బ్యాచ్ లకు చెందిన 600 మంది పైగా హాజరైన విద్యార్థులు తాము ఉన్నత స్థాయికి చేరుకోవడానికి దోహదం చేసిన గురువులను, తమ సహాధ్యాయులను సుదీర్ఘకాలం తర్వాత కలవడం తో ఆ ప్రాంగణమంతా ఉద్వేగ భరిత వాతావరణం కనిపించింది. తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పాఠశాల గదుల్లో ఉల్లాసంగా తిరిగారు. గురువులకు పాదాభివందనం చేసి విద్యార్థులు ఆశీస్సులు అందుకున్నారు. తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు నేడు ఉన్నత స్థాయికి చేరుకోవడం చూసి ఉపాధ్యాయులు ఆనందభరితులయ్యారు.
తదుపరి ప్రథమ(ప్రమద నంది) కళ్యాణ మండపంలో పూర్వ విద్యార్థులైన డాక్టర్ రవికృష్ణ, ఫ్యాక్టరీస్ అధికారి శివకుమార్ రెడ్డి, రవి ప్రకాష్, శ్రీధర్, ప్రమద నంది దేవస్థానం చైర్మన్ చలం బాబు, విజయ భాస్కర్, జర్నలిస్ట్ మధు, వరదా మురళి, మహబూబ్ బాషా తదితర నిర్వాహక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఒక్కో గురువును ఒక బ్యాచ్ విద్యార్థుల బృందం శాలువా, పూలమాల, తలపాగా, నూతన వస్త్రాలు, జ్ఞాపిక, కొబ్బరికాయతో తాంబూలం,ట్రావెల్ బ్యాగ్ బహుమతులను అందించి అంగరంగ వైభవంగా సత్కరించారు. సన్మాన స్వీకరించిన గురువులతో ప్రతి బ్యాచ్ గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు.
ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నివర్తి మోహన్ మాట్లాడుతూ తమ తండ్రి నివర్తి వెంకటసుబ్బయ్య నంద్యాలలో సంజీవ్ నగర్ శ్రీనివాస్ నగర్ ఏర్పాటుకు నాంది పలికారని, సంజీవనగర్ ఏర్పడిన తర్వాత అక్కడ పిల్లలకు పాఠశాల అవసరం ఉండడంతో 1956లో ఈ పాఠశాలను స్థాపించారని తెలిపారు. తదుపరి వివిధ సందర్భాలలో నిర్మించిన భవనాలను అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, అప్పటి ప్రధానమంత్రి నరసింహారావు వంటి ప్రముఖులు ప్రారంభించారని తెలిపారు. ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలగా 1974లో 10వ తరగతి బ్యాచ్ మొదలుపెట్టి దాదాపు నాలుగు దశాబ్దాల పాటు పట్టణంలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలగా నిలిచిందని అన్నారు. ఒక సమయంలో దాదాపు 200 మంది విద్యార్థులు పాఠశాలలో ఉండే వారిని తెలిపారు. పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులు లేకపోవడం, అనేక ప్రైవేట్ పాఠశాలలు రావడంతో ప్రస్తుతం తక్కువ సంఖ్యతో పాఠశాల నడుపుతున్నామని, భవనాలకు కూడా మరమ్మతుల అవసరం ఉందని అన్నారు.
డాక్టర్ రవి కృష్ణ, శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల, ఉపాధ్యాయులు విద్యార్థులు అందరినీ ఉన్నత విలువలతో తీర్చిదిద్దారని, వివిధ రంగాలలో ఈ పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్న వారు రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో నలుమూలలా ఉన్నారని తెలిపారు. వీరందరి సహకారంతో పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పూర్వ విద్యార్థులు అందరి తరపున ప్రకటించారు.
ఈ కార్యక్రమంలో విశ్రాంత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీరాములు, ఆంజనేయులు, శ్రీరంగం, సుబ్బరాయుడు, మల్లికార్జున, నరసింహారావు,రామ సుబ్బారెడ్డి,చంద్రశేఖర్, రామ్మూర్తి, శేషఫణి శర్మ, గంగాధర శాస్త్రి, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు తిరుమల రావు, ఉపాధ్యాయులు సునీతమ్మ, పుల్లయ్య గంగాధర రెడ్డి పాల్గొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సత్కారం స్వీకరించారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు దుర్మరణం

- జాతీయ రహదారి ఎన్‌హెచ్-44 పై ప్రమాదం
- పుల్లగుమ్మి గ్రామంలో విషాదఛాయలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జాతీయ రహదారి ఎన్‌హెచ్-44 పై చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి...
కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం పుల్లగుమ్మి గ్రామానికి చెందిన దివంగత తలారి మద్దిలేటి కుమారుడు తలారి విష్ణు (24) శుక్రవారం (04-09-2026) రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనం (నెంబర్-ఏపీ-39 డీజీ-9424) పై ప్రయాణిస్తున్నాడు. ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపైకి చేరుకోగానే వాహనం అదుపుతప్పి కిందపడిపోవడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు.
సమాచారం అందుకున్న వెంటనే క్షతగాత్రుడిని 108 అంబులెన్స్ ద్వారా కర్నూలు ప్రభుత్వ





సర్వజన ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆసుపత్రిలో విధుల్లో ఉన్న వైద్యులు పరిశీలించి అప్పటికే అతను మృతి చెందినట్లు ధ్రువీకరించారు.
మృతుని తల్లి తలారి సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉలిందకొండ ఎస్సై (గా×) పి. నిరంజన్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. కాగా, మృతుడికి ముగ్గురు సోదరీమణులు ఉన్నారు. చేతికందివచ్చిన ఒక్కగానొక్క కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పుల్లగుమ్మి గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# నంద్యాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల










పట్టణంలోని స్థానిక ఎన్‌జీవోస్ కాలనీలోని కోఆపరేటివ్ ఫంక్షనల్ సమీపంలో ఉన్న నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో, మరియు నడిగడ్డలోని నబీనగర్ రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం పాల్గొన్న ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వి యాకుబ్ మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి నడవడికను నేర్పించి సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే బలమైన పునాది అని ఇషాక్‌వలి పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలో ఉన్న ప్రత్యేక ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహిస్తూ ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడమే పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణతో కూడిన బోధనకు తమ పాఠశాలలో ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. విద్యార్థులు తమ గురువులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, తమ జీవితాల్లో ఉపాధ్యాయుల ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయులుగా తులసి, పుల్లమ్మ, చిన్న బాబు, రిజ్వాన, హేమలత, మరియు రాయల్ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా శారద, రేష్మ, ఆస్మా, రేష్మ, ఫర్హాన బాజీ, రషీద, ఈ కార్యక్రమంలో రాయల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇ.వి. పవర్ మాక్స్ స్కూటీ గురించి స్పాన్సర్ చేసిన వారికి బహుమతులు అందజేత..

పల్లె వెలుగు దినపత్రిక గడివేముల పర్యావరణన్నీ దృష్టిలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు





ప్రవేశపెట్టిన పెడుతున్నారు ఎలక్ట్రానిక్ బైక్ ల గురించి ఇ.వి. పవర్ మాక్స్ నంద్యాల బ్రాంచ్ లో గత వారం లో నిర్వహించిన సమావేశం నందు స్పాన్సర్ చేసిన ప్రతి ఒక్కరికి స్కూటీ అడ్వాన్స్ రూపంలో 5000 చెల్లించి ఐడి క్రియేట్ చేసిన వారికి కంపెనీ తరఫున ఉచిత బహుమతులు అందజేస్తాము గతంలో తెలిపారు అదేవిధంగా ఈరోజు శనివారం కావడంతో విజేతలుగా నిలిచిన వారికి కుటుంబానికి ఉపయోగపడే విధంగా కంపెనీ ఎండి ఉప్పరి దస్తగిరి మరియు టీమ్ లీడర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నంద్యాల బ్రాంచ్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా చుట్టుపక్కల గ్రామాల నుంచి దాదాపు 150 మంది సభ్యులతో సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో కాలుష్యం నియంత్రణ కోసం పెట్రోల్ కు వాడకం తగ్గించి ఎలక్ట్రానిక్ స్కూటీలను వాడడం వలన జీవనశైలికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మానవాళికి ఎటువంటి హాని ఉండదు అని మీ సమావేశంలో చర్చించడం జరిగింది, గత వారంలో ఇచ్చిన మాట ప్రకారం విజేతలుగా స్పాన్సర్ గా చేయించిన వారికి బహుమతులు అందుకున్న వారిలో దాదాపు 24 మంది ఎంపిక కావడం జరిగింది ఇందులో ఒక స్పాన్సర్ చేసిన వారికి కుటుంబ ఖర్చుల నిమిత్తము ఐదు కిలోల చక్కెర బెల్లం, రెండు స్పాన్సర్ చేసిన వారికి చక్కెర బెల్లం మరియు ఐదు కిలోల కంది బేడలు, ఆరు నూతన ఐడీలు (అడ్వాన్స్ రూపంలో ఐదు వేలు చెల్లించి ఐడి)స్పాన్సర్ చేసిన వారికి 5 కిలోల కంది బేడలు, 5 కిలోల చక్కెర బెల్లం ,25 కిలోల సన్న సోనామసూరి బియ్యం , టీం లీడర్స్ మరియు కంపెనీ ఎండి దస్తగిరి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం ఉచితంగా అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఇ.వి. పవర్ మాక్స్ టీం లీడర్లు మరియు కంపెనీ ఎండి దస్తగిరి మళ్లీ ఈ శనివారం నుంచి వచ్చే శుక్రవారం అర్ధరాత్రి వరకు ఎవరైతే నూతన ఐడీలు క్రియేట్ చేస్తారో వారికి ఈ బహుమతులు యధావిధిగా అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది . మరిన్ని వివరములకు నంద్యాల బ్రాంచ్ ఆఫీస్ సెల్ నెంబర్, 9381704582,9642408057, సంప్రదించవచ్చును.

# ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అధికారులు సమగ్ర కార్యాచరణతో సిద్ధంగా ఉండాలి.

- పంటల సాగులో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి.
- రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో పనిచేయాలి.
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఎల్నినో ప్రభావం కారణంగా జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో దాని ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవనం, పశు సంవర్ధక, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న కార్యక్రమాలు, పురోగతి, లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో సీపీఓ ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం కారణంగా జిల్లాలో ఇప్పటివరకు సాధారణం కంటే 64.1 శాతం లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. జిల్లాలో సుమారు 2.20 లక్షల హెక్టార్ల వ్యవసాయ భూమి ఉండగా, ఇప్పటివరకు సుమారు 1.65 లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేసినట్లు తెలిపారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. నీటి ఎద్దడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి, మొక్కజొన్న వంటి అధిక నీటి అవసరం ఉన్న పంటల సాగును తగ్గించి, శనగ, సోయాబీన్, పెసర తదితర తక్కువ నీటి అవసరం ఉన్న పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. ముఖ్యంగా మొక్కజొన్నకు ప్రత్యామ్నాయంగా కంది సాగును ప్రోత్సహించేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ-క్రాప్ నమోదు ప్రాధాన్యతను రైతులకు వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. పంట నష్టపోయిన సందర్భంలో ప్రభుత్వ పథకాల ద్వారా పరిహారం, పంట బీమా వంటి ప్రయోజనాలు పొందేందుకు ఈ-క్రాప్ నమోదు కీలకమని, పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-క్రాప్‌లో నమోదు అయ్యేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.







జిల్లాలో మొత్తం 49,050 హెక్టార్ల ఉద్యాన పంటల విస్తీర్ణం ఉండగా, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 25,261 హెక్టార్లలో వివిధ ఉద్యాన పంటలు సాగు చేస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని మరింత పెంచడంతో పాటు రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక వసతులు, మార్కెటింగ్ సదుపాయాలు అందేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఉద్యాన రంగ అభివృద్ధికి జిల్లాలో రూ.986.63 కోట్ల మేర నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మైనర్ ఇరిగేషన్ అభివృద్ధికి రూ.434.76 కోట్లు, మార్కెట్ మౌలిక వసతుల కల్పనకు రూ.50 కోట్లు, పంట అనంతర నిర్వహణ (పోస్ట్ హార్వెస్ట్)కు రూ.47 కోట్లు, ఫార్మ్ మెకానైజేషన్‌కు రూ.27 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. ఈ నిధులను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సద్వినియోగం చేసి రైతులకు గరిష్ట ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా ఇప్పటివరకు 70,205 మంది రైతులు లబ్ధి పొందినట్లు కలెక్టర్ తెలిపారు. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచేందుకు ఆధునిక నీటిపారుదల విధానాలను రైతులకు మరింత చేరువ చేయాలని సూచించారు. ఆటోమేషన్ సాంకేతికతను వినియోగించడం ద్వారా ఇంటి నుంచే పొలాలకు అవసరమైన మేరకు నీటిని విడుదల చేసుకునే సౌకర్యం అందుబాటులో ఉందని, ఈ సాంకేతికతపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ రైతులకు నిబంధనల మేరకు వంద శాతం సబ్సిడీ ప్రయోజనం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పశు సంవర్ధక శాఖ, ప్రజారోగ్యం, గ్రామ పంచాయతీలు, డ్వామా తదితర శాఖల పనితీరు, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, లక్ష్యాల సాధన, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ప్రతి శాఖ తమ పరిధిలోని కార్యక్రమాలను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసి, ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సమర్థవంతంగా అందేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

# శ్రీ గుంటెప్ప స్వామి జాతర మహోత్సవంలో

## ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 5 ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీలో



నిర్వహించిన శ్రీ గుంటెప్ప స్వామి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ గుంటెప్ప రంగస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతర మహోత్సవానికి హాజరైన భక్తులు, ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ గుంటెప్ప స్వామి వారి ఆశీస్సులతో ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గాయపడిన బీజేపీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 5 ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని తిమ్మాపురం



గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు పెద్దయ్య మరియు వారి కుమారుడు బైక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు వారిని పరామర్శించారు.

ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ పెద్దయ్య ని, వారి కుమారుడిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడు కార్యకర్తలకు అండగా వుంటుందని భరోసా ఇచ్చిన గురురాజ్ దేశాయ్. అనంతరం వారికి ఆర్థిక సహాయం చేసి జాగ్రత్తగా నిధానంగా బైక్ నడపాలని వేగం కన్నా ప్రాణం ముఖ్యమని కుటుంబ సభ్యులకు జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బిల్ నారాయణ, ఎల్ఎల్సీ కాల్వ చైర్మన్ రామన్న గౌడ్, తిమ్మాపురం టిడిపి నాయకులు గోవిందు, తిమ్మాపురం సత్యన్న, బీజేవైఎం కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు మజార లోకేష్, ఎమ్మిగనూరు పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, నందవరం సీనియర్ నాయకులు కళ్ళేల్ శివ, నందవరం బీజేవైఎం మండల అధ్యక్షులు దండు వీరేష్ మరియు కార్యకర్తలు తిమ్మప్ప, పంపయ్య పాల్గొన్నారు.

# శ్రీ రవీంద్ర భారతి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## -పాఠశాల యాజమాన్యం వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు


గడివేముల: శ్రీ రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, గడివేముల నందు సెప్టెంబర్ 5న లిఉపాధ్యాయ దినోత్సవ వేడుకలనులి యాజమాన్యం వారు ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త మరియు ఆదర్శ ఉపాధ్యాయుడు లిడా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌లి జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల గొప్పతనాన్ని తెలియజేస్తూ ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయుల సేవలను, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారి పాత్రను కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అందించడం ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యంవారు సుబ్బారాయుడు, రాఘవేంద్ర, సీతారామ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# అహోబిలం లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న సినీ నటుడు శ్రీకాంత్

## మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు

ఆళ్లగడ్డ,పల్లె వెలుగు సెప్టెంబర్ 5: ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం



లక్ష్మీనరసింహస్వామిని సినీ నటుడు శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీకాంత్ అహోబిలానికి వచ్చిన విషయం తెలుసుకున్న అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.





Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com